# నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన జనం

### జనసందోహంతో కిక్కిరిసిన టిడిపి కార్యాలయం

ధర్మవరం టౌన్, జనవరి 1 ప్రభాతవార్త



శుభాకాంక్షలు తెలియజేస్తున్న పార్టీ నాయకులు కార్యకర్తలు

టిడిపి ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. నూనత సంవత్సర వేడుకలు స్థానిక టిడిపి కార్యాలంలో వేడుకగా జరిగాయి. ధర్మవరం, రాప్తాడు నియోజకవర్గాల నలుమూలలనుండి తరలివచ్చిన జనంతో కార్యాలయం కిక్కిరిసిపోయింది. ప్రతి ఒక్కరినీ అప్యాయంగా పలుకరిస్తూ వారి నుండి శుభాకాంక్షలు అందుకున్నారు. గజమాలలు, పుష్ప గుచ్చాలు, పట్టు శాలువలు, పండ్లుతో వచ్చిన పార్టీ నాయకులు, కార్యకర్తలు శ్రీరామ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024లో ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. వైసిపి పాలనలో ప్రజలు పడుతున్న ఇబ్బందులకు ఇక ముగింపుల భిస్తుందని తెలిపారు. వచ్చేది చంద్రన్న పాలన అన్నారు. ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుని ధర్మవరం నియోజకవర్గాన్ని సర్వతోముఖాభివృద్ధికి పాటుపడతామని ఆయన బరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా టిడిపి కార్యాలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అంతకుముందు వెంకటాపురంలో తండ్రి పరిటాల ఘాట్‌లో పూజలు నిర్వహించారు.

## ధర్మవరం జనసైనికునికి శుభాకాంక్షల పరంపర

ధర్మవరం టౌన్; జనవరి 1 ప్రభాతవార్త



చిలకం మధుసూధనరెడ్డికి శుభాకాంక్షలు తెలియజేస్తున్న పార్టీ నాయకులు

నూతన సంవత్సర వేడుకలు ధర్మవరం జనసైనికుడు చిలకం మధుసూధనరెడ్డి ఇంట ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో పాల్గొన్న నియోజకవర్గ జనసైనికులు, వివిధ నియోజక వర్గాల జనసేన పార్టీ నాయకులు ఆయనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. గజమాలలు, పుష్పగుచ్చాలు, శాలువలు, పండ్లుతో వచ్చి చిలకంకు అభినందనలు అందజేశారు. నూతన సంవత్సరంలో జరిగే ఎన్నికల్లో జనసేన-తెలుగు దేశం పార్టీ విజయం సాధిస్తుందని ఆకాంక్షించారు. చిలకం మధుసూధనరెడ్డికి ఎంఎల్ఏ పదవి వరిస్తుందని పలువురు అనడం కనిపించింది. ఈ సందర్భంగా చిలకం మాట్లాడుతూ నూతన సంవత్సరంలో ప్రజలు సుభిక్షంతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. నూతన ప్రభుత్వం ప్రజారంజకపాలన అందిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. తనకు శుభాకాంక్షలు తెలిపేందుకు వచ్చిన వారికి ఆయన ధన్యవాదాలు తెలిపారు.

## స్వామి వివేకానంద జయంతిను పురస్కరించుకొని పోటీలు

### -అసోసియేషన్ ఆఫ్ యోగ ఇన్ ఉరవకొండ రీజియన్

ఉరవకొండ, జనవరి 1 ప్రభాతవార్త

ఈనెల 12వ తేదీన శుక్రవారం స్వామి వివేకానంద జయంతిను పురస్కరించుకొని వివిధ అంశాల్లో పోటీలు నిర్వహించడం జరుగుతుందని ఆయుర్ (అసోసియేషన్ ఆఫ్ యోగ ఇన్ ఉరవకొండ రీజియన్) సంస్థ అధ్యక్షులు సుధాకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి తాటికొండ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటల నుండి లయన్స్ క్లబ్ యోగ కేంద్రంలో ఈ పోటీలు కొనసాగుతాయని 9 సంవత్సరాల నుండి 55 సంవత్సరాలలోపు వయసుగల వారు ఎవరైనా ఆయా విభాగాల్లో జరిగే పోటీల్లో పాల్గొనవచ్చన్నారు. జూనియర్, సీనియర్, సూపర్ సీనియర్ విభాగాల్లో స్వామి వివేకానంద ఉత్తేజిత ప్రసంగాలపై వక్తృత్వ, జీవిత చరిత్రపై వ్యాసరచన, వేషధారణ పోటీలు జరుగుతాయన్నారు. 11న గురువారం యోగాసనాల పోటీలు సాయంత్రం 4 గంటలకు జరుగుతాయన్నారు. పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన వారికి ప్రశంసా పత్రాలతోపాటు బహుమతులు అందించడం జరుగుతుందన్నారు. మరిన్ని వివరాలకు సెల్ నంబర్ 99634 98250కు సంప్రదించాలని కోరారు.

## ఎంపీపీ యం.నరసింహులును సన్మానించిన కళాకారులు

### -నాటక రంగానికి చేసిన సేవలను కొనియాడిన సరస్వతి నాటక కళా మండలి

ఉరవకొండ, జనవరి 1 ప్రభాతవార్త



ఎంపీపీ యం.నరసింహులను సన్మానించిన కళాకారుల దృశ్యం

ఉరవకొండ మండల పరిషత్ అధ్యక్షులు యం.నరసింహులును కళాకారులు ఘనంగా సన్మానించారు. పట్టణంలోని స్థానిక గవిమఠం ఆవరణంలోని సరస్వతి నాటక కళామండలి భవనంలో సోమవారం జరిగిన కార్యక్రమంలో కళాకారులు ఆయనకు షాలువాకప్పి పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కళామండలి సభ్యులు లత్తవరం వెంకటేశులు, హనుమంతు తదితరులు మాట్లాడుతూ కళాకారుడిగా ఎన్నో నాటక ప్రదర్శనలు ఇచ్చి ప్రజల ఆధరాభిమానాలు పొందిన యం.నరసింహులు మండల పరిషత్ అధ్యక్షులుగా ఎన్నిక కావడం గర్వకారణమన్నారు. ఆయన నేతృత్వంలో మండలం మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. అదేక్రమంలో నాటక రంగం, కళాకారుల అభివృద్ధి కృషి చేయాలని కోరారు. ఎంపీపీతోపాటు మాజీ జెడ్పీటీసీ ఎస్.తిప్పయ్య, సీనియర్ జర్నలిస్టు హావళిగి ఓబులేసు, సీనియర్ కళాకారుడు జల్లిపల్లి లాలెప్ప, హార్మోనిస్టులను కళామండలి ఘనంగా సన్మానించింది. ఈ కార్యక్రమంలో సరస్వతి నాటక కళామండలి సభ్యులు తండా లక్ష్మన్న, వెలిగొండ వంకారిగౌడ్, పి.సిద్దప్ప, రేణిమాకులపల్లి మారుతి తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ, జెడ్పీ చైర్‌పర్సన్‌ను కలిసిన ఎంపీపీ

### -నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి సన్మానం

ఉరవకొండ, జనవరి 1 ప్రభాతవార్త





ఎంపీ తలారి రంగయ్య, జెడ్పీ చైర్‌పర్సన్‌లకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

ఉరవకొండ ఎంపీపీ యం.నరసింహులు సోమవారం జిల్లా కేంద్రం అనంతపురంలో అనంతపురం పార్లమెంటు సభ్యులు తలారి రంగయ్య, జిల్లా చైర్‌పర్సన్ బోయ సుశీలమ్మను మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఇరువురికి పుష్పగుచ్చాలు అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఆయన ఘనంగా సత్కరించారు. ఉరవకొండ మండల అభివృద్ధి సంపూర్ణ సహాయ సహకారాలు అందజేయాలని ఈ సందర్భంగా ఎంపీపీ వారిని కోరారు. ఆయన వెంట విడపనకల్లు మాజీ జెడ్పీటీసీ ఎస్.తిప్పయ్య, వైసీపీ నాయకులు వడ్డే ఆంజినేయులు తదితరులు ఉన్నారు.

# ఆచారి జ్యువెలర్స్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్

### -వ్యాపారం దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్ష

ఉరవకొండ, జనవరి 1 ప్రభాతవార్త



ఆచారి జువెలర్స్ దుకాణాన్ని రిబ్బన్ కత్తిరించి ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్



దుకాణం యజమాని జగదీష్ ఆచారి కుటుంబతో ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్

పట్టణంలోని క్లాక్ టవర్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆచారి జ్యువెలర్స్‌ను సోమవారం ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మెన్ పయ్యావుల కేశవ్ ప్రారంభించారు. అట్టహాసంగా జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ఎమ్మెల్యే రిబ్బన్ కత్తిరించి నగల దుకాణాన్ని ప్రారంభించి పూజా కార్యక్రమాల్లో పాల్గొనగా దుకాణం యజమాని వి.జగదీష్ ఆచారి ఆయన్ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ వ్యాపారం దినదినాభివృద్ధి సాధించాలని ఆకాంక్షించి దుకాణం యజమాని వి.జగదీష్ ఆచారి, వారి కుటుంబానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మాలగుండ్లకు జన్మదిన శుభాంక్షలు తెలిపిన గోరంట్ల వైసిపి నాయకులు

గోరంట్ల,జనవరి 1,ప్రభాతవార్త:



ఎమ్మెల్యేను ఘజమాలతో సన్మానిస్తున్న దృశ్యం

సత్యసాయి జిల్లా వైసిపి అధ్యక్షులు ఎమ్మెల్యే శంకర నారాయణకు గోరంట్ల మండల వైసిపి నాయకులు జన్మదిన, నూతన సంవత్సర శుభాంక్షలు తెలియజేశారు. పెనుకొండలోని ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర నారాయణ నివాసంలో సోమవారం గోరంట్ల మండలంలోని ప్రజా ప్రతి నిధులు భారిఎత్తున తరలి వెళ్లి ఆశేష జనసందోహం మధ్య ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర నారాయణ జన్మదినాన్ని పురస్కరించుకోని భారి ఎత్తున ధుశ్మమాల వల ఘజమాలలతో సన్మానించి జన్మదిన,నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తు కుక్ కట్ చేయించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ పాటూరి శంకరరెడ్డి, మేజర్ పంచాయతీ సర్పంచ్ సరోజనాగే నాయక్, ఎంపిపి ప్రమిలామూర్తి, మండల కన్వీనర్ లక్ష్మినరసప్ప. మండల సచివాలయ కన్వీనర్ నరసింహారెడ్డి(సమర), పట్టణ కన్వీనర్ ధనుంజయరెడ్డి, వైస్ ఎంపిపి నాగభూషనరెడ్డి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ నూర్ అహ్మద్, ఏపి ఎన్జీఓ మాజి ఉపాధ్యక్షులు సుబ్బారెడ్డి, జడ్పి కోఆప్షన్ డైరెక్టర్ భాషా, పేయ్యాల వెంకటశివారెడ్డి, పాటూరి లక్ష్మిరెడ్డి, చిట్టా తులసికుమార్, రంగారెడ్డి, మండలంలోని సర్పంచ్, ఉపసర్పంచ్‌లు, ఎంపిటిసిలు, వార్డు సభ్యులు భారి ఎత్తున పాల్గొని ఎమ్మెల్యేకి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఎంపి తలారి రంగయ్య,జడ్పిచైర్‌పర్సన్‌లకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన బోయలక్ష్మినారాయణ

గోరంట్ల,జనవరి 1,ప్రభాతవార్త:



చిత్రపటాన్ని అందిస్తున్న దృశ్యం

అనంతపురం జిల్లా జడ్పిచైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, అనంతపురం ఎంపి తలారి రంగయ్యలకు వాల్మీకి రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు జినవాడ్లపల్లి బోయ లక్ష్మినారాయణ సోమవారం వారి నివాసంలో వారి చిత్రపటాన్ని భహుకరించి పూలమాలతో సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు ముదిగుబ్బ మురళి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే బికే పార్థునికి నూతన సంవత్సర శుభాంక్షలు తెలిపిన గోరంట్ల తెదేపా నాయకులు

గోరంట్ల,జనవరి 1,ప్రభాతవార్త:



మాజి ఎమ్మెల్యేను సన్మానిస్తున్న దృశ్యం

మండల పరిధిలోని తేదేపా నాయకులు బీకే పార్థసారథికి నూతన సంవత్సర శుభాంక్షలు తెలిచజేశారు. నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా సోమవారం మండలంలోని మాల్లపల్లి పంచాయతీకి చెందిన హిందూపురం పార్లమెంట్ కార్యదర్శి దేవా నరసింహులు, పెనుకొండ నియోజకవర్గ మైనార్టీ ప్రధాన కార్యదర్శి ఫీరోజ్ బాషా ఆధ్వర్యంలో కీయా పరిశ్రమ వద్ద తేదేపా సత్యసాయి జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే బీకే పార్థసారధిని దుశ్శాలవా, ఘజమాలలతో సత్కరించిన అనంతరం అభిమానులు భారిగా ఏర్పాట్లు చేసిన కుక్‌ను బికే పార్థసారధి కట్ చేసి అభిమానులకు తినిపించారు. ఈ కార్యక్రమంలో గంగిరెడ్డి, అంగడి గంగిరెడ్డి, వెంకటరెడ్డి, నాగేంద్ర, చందు, అశ్వర్థప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఆనారోగ్యంతో హేమావతి సిద్ధేశ్వర స్వామి ఈఓ మృతి

అమరాపురం,జనవరి 1,ప్రభాతవార్త:



ఈఓ కే.నాగేంద్ర ప్రసాద్‌రావు ఫైల్ పోటో

పవిత్ర పుణ్యక్షేత్రం అయిన హేమావతి హెంజేరు సిద్ధేశ్వర స్వామి మొదటి శ్రేణి కార్యనిర్వహన అధికారిగా విధులు నిర్వహిస్తున్న కే.నాగేంద్ర ప్రసాద్‌రావు హైదరాబాద్‌లో అనారోగ్యంతో చికిత్స పోందుతూ సోమవారం మృతి చెందినారు. ఈ సందర్భంగా అతని కుటుంబానకి స్థానిక అలయ కమిటీ చైర్మన్ మంజునాథ్, కమిటీ సభ్యులు దేవాదాయ శాఖ సిబ్బంది అతని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. విధి నిర్వహనలో అంకిత భావంతో పని చేసి అధికిరి అనారోగ్యంతో మృతి చెందడం పట్ల ఆలయ కమిటి చైర్మన్, స్థానిక నాయకులు తీవ్ర దిగ్భ్రాంతి వెక్తం చేశారు.

## నిజాన్ని నిర్భయంగా ప్రజలకు తెలియజేసే ఆయుధం పత్రిక



వార్త 2024 క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్సీ

మడకశిర జనవరి 01 ప్రభాతవార్త; నిజాన్ని నిర్భయంగా ప్రజలకు తెలియజేసే ఆయధమే పత్రిక అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ నియోజకవర్గ ఇంఛార్జ్ గుండుమల తిప్పేస్వామి అన్నారు. సోమవారం బాలాజినగర్‌లో ఆయనచేతుల మీదుగా 2024 వార్త క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రసార మాధ్యమాలది నాలుగవ స్థానమని ప్రజాభిప్రాయాన్ని ప్రజల సమస్యలను ప్రభుత్వానికి తెలిపి వాటిని పరిష్కరించే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి ప్రజా సమస్యలను తీర్చెందుకు పత్రిక వ్యవస్థ కీలకంగా వ్యవహరిస్తోందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వార్త మడకశిర ఇంఛార్జ్ వాల్మీకి గంగాధర్, టౌన్ విలేకరి కాపు రామాంజినేయులు, మంజునాథ్, కాంతరాజు, నాగభూషణ, హనుమంతేగౌడు, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల వేళ ముఖ్య నాయకులకు నూతన సంవత్సర శుభాంక్షలు వెల్లువ





నాయకులకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న దృశ్యాలు





అమరాపురం,జనవరి 1,ప్రభాతవార్త:

మడకశిర నియోజకవర్గంలో నూతన సంవత్సరం 2024న సందర్భంగా జనవరి 1వ తేది సోమవారం అన్ని రాజీయ పార్టీల ముఖ్య నాయకులకు అమరాపురం మండలానికి చెందిన ఆయా పార్టీ నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలియజేయాడానికి తరలి వెళ్లారు. ముఖ్యంగా మడకశిర నియోజకవర్గంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిడబ్యూసి మెంబరన రఘువీరారెడ్డికి మరియు మాజీ ఎమ్మెల్యే సుధారక్‌కు నీలకంఠాపురంలోని నీలకంటేశ్వర దేవస్థానంలో కాంగ్రెసన పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మడకశిర నియోజకవర్గ ఇంజార్జ్ గుండుమల తిప్పేస్వామికి అతని స్వగృహం నందు టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలి వెళ్లి నూతన సంవత్సర శుభాంక్షలు తెలియజేశారు. అదేశవిధంగా మడకశిర నియోజకవర్గం శాసన సభ్యులు డాక్టర్ తిప్పేస్వామికి స్వగృహం నందు వైకాపా నాయకులు, కార్యకర్తలు మరియు అధికారులు ప్రత్యేక నూతన సంవత్సర శుభాంక్షలు తెలియజేశారు. మడకశిర నియోజకర్గం మాజీ ఎమ్మెల్యే మద్దనకుంట ఈరన్నకు అమరాపురంలోని అమని స్వగృహం నందు నాయకులు, కార్యకర్తలు నూతన సంవత్సర శుభాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా మాజీ మంత్రి హెచ్‌బి నరేస్ గౌడ్‌కు, రాష్ట్ర కుంచిటిక ఒక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ నలినికి, మాజీ ఎమ్మెల్యే వైటి ప్రభాకర్‌రెడ్డికి. రోళ్ల జడ్పిటిసి అనంతరాజుకు మరియు వివిధ పార్టీ ముఖ్య నాయకులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## నూతన సంవత్సర ఆరంభ రోజూ కొనసాగిన అంగన్‌వాడీల నిరవధిక సమ్మె

ఉరవకొండ, జనవరి 1 ప్రభాతవార్త



ఉరవకొండలో సమ్మె చేస్తున్న అంగన్‌వాడీల దృశ్యం

నూతన సంవత్సర ఆరంభ రోజూ అంగన్‌వాడీల సమ్మె కొనసాగింది. వేతనాలు పెంచాలని, సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు గ్రాట్యుటీ అమలు చేయాలన్న తదితర డిమాండ్లతో అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో అంగనవాడీలు రాష్ట్ర వ్యాప్తం చేపట్టిన నిరవధిక సమ్మె సోమవారం 20వ రోజు ఉరవకొండలో కొనసాగింది. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి మా సమస్యలపట్ల సానుకూలంగా స్పందించి పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పెరిగిన నిత్యవసర ధరల మధ్య చాలీచాలని జీతాలతో తాము తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. తాము గొంతెమ్మ కోర్కెలు కోరడంలేదని న్యాయమైన డిమాండ్లే ప్రభుత్వం ముందు ఉంచామన్నారు. కాగా సమ్మెలో సీపీఎం నాయకులు ఎన్.మధుసూదన్, ఎ.రంగారెడ్డి, బి.మురళి, జి.శీనప్ప, ఆర్.వెంకటేశులు, కె.సిద్ధప్ప, ఆర్.వినోద్‌కుమార్, వి.వీరాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీటీఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్, డైరీల ఆవిష్కరణ

### -హాజరైన ఎంపీపీ యం.నరసింహులు, ఎంపీడీఓ యం.డి.అమృత్‌రాజ్

ఉరవకొండ, జనవరి 1 ప్రభాతవార్త



నూతన సంవత్సర క్యాలెండర్, డైరీలను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ యం.నరసింహులు, ఎంపీడీఓ యం.డి.అమృత్‌రాజ్ తదితరులు

ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ నూతన సంవత్సరం క్యాలెండర్, డైరీల ఆవిష్కరణ కార్యక్రమం సోమవారం అట్టహాసంగా జరిగింది. పట్టణంలోని స్థానిక మండల పరిషత్ కార్యాలయంవద్ద జరిగిన కార్యక్రమానికి ఎంపీపీ యం.నరసింహులు, ఎంపీడీఓ యం.డి.అమృత్‌రాజ్, మాజీ జెడ్పీటీసీ, పూర్వ ఏపీటీఎఫ్ రాష్ట్ర నాయకులు ఎస్.తిప్పయ్య ముఖ్య అతిధులుగా హాజరై క్యాలెండర్, డైరీలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 76 సంవత్సరాలుగా ఏపీటీఎఫ్ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి విద్యారంగ, ఉపాధ్యాయులు సంక్షేమానికి ఎంతో కృషి చేస్తోందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ జిల్లా అసోసియేట్ కార్యదర్శి బి.హనుమప్ప, జిల్లా ఉపాధ్యక్షులు సాకే భాస్కర్, జిల్లా ప్రత్యేక ఆహ్వానితులు బి.నారాయణస్వామి, ఎస్.కిషోర్, ఉరవకొండ మండల అధ్యక్షులు పాండురంగ, విడపనకల్లు మండల ప్రధాన కార్యదర్శి టి.నరసింహులు, నాయకులు జె.నాగరాజు, వి.భాస్కర్, బి.పంపాపతి, ఎస్.భాస్కర్, అశోక్‌కుమార్, బి.నాగరాజు, కుమైల్ అష్రాఫ్, శర్మస్, కె.నాగేంద్ర, ఆదినారాయణ, కె.దాదా ఖలంధర్ తదితరులు పాల్గొన్నారు.

## పంటనష్టం, బీమా అందించి రైతులను ఆదుకోవాలి

- తహశీల్దార్ కార్యాలయం ముందు మోకాళ్ళపై కూర్చొని సీపీఎం ధర్నా
- ఈ ఏడాదైనా పంట చేతికందేంతవరకు ఆయకట్టుకు నీరిచ్చి కాపాడాలి
- కరవు సహాయక చర్యలు యుద్ధప్రాతిపదికన చేపట్టాలని డిమాండ్

ఉరవకొండ, జనవరి 1 ప్రభాతవార్త



తహశీల్దార్ కార్యాలయం ముందు మోకాళ్ళపై కూర్చొని ధర్నా చేస్తున్న సీపీఎం నాయకులు

తీవ్ర వర్షాభావ పరిస్థితుల కారణంగా ఖరీఫ్, రబీ పంట కాలాల్లో సాగుచేసిన పంటలు పండక నష్టపోయిన రైతులకు ప్రభుత్వం వెంటనే పంటనష్టంతోపాటు బీమా సాయం అందించి ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ సీపీఎం పార్టీ సోమవారం పట్టణంలోని మండల తహశీల్దార్ కార్యాలయం ముందు మోకాళ్ళపై కూర్చొని వినూత్న రీతిలో ధర్నా నిర్వహించింది. ఈ సందర్భంగా ఆపార్టీ మండల కార్యదర్శి ఎన్.మధుసూదన్, జిల్లా కమిటీ సభ్యుడు ఎ.రంగారెడ్డి తదితరులు మాట్లాడుతూ రైతులను అన్నివిధాలుగా ఆదుకుంటామని చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం కేవలం మాటలకే పరిమితమైందన్నారు. పంట పెట్టి నష్టపోయిన రైతులకు ఎకరాకు 50వేల రూపాయలు, పంట పెట్టని రైతులకు 30వేల రూపాయలు పరిహారం అందించి ఆదుకోవాలన్నారు. నకిలీ పురుగుల మందులు, ఎరువులు విక్రయించే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ఏడాదైనా హంద్రీనీవా, హెచ్ఎల్‌సీ ఆయకట్టులకు పంట పూర్తీ అయ్యేంతవరకు సాగునీటిని అందించాలని, నియోజకవర్గంలోని చెరువులన్నింటినీ నింపాలని కోరారు. ఆయకట్టుకు పంట చేతికందే సమయంలో నీటిని నిలిపి వేస్తుండటంతో రైతులు కోట్ల రూపాయల పెట్టుబడులు దిగుబడులను కోల్పోతున్నారని ఆ పరిస్థితులు పునరావృతం కాకుండా చూడాలన్నారు. ధర్నా అనంతపురం అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బి.మురళి, జి.శీనప్ప, ఆర్.వెంకటేశులు, కె.సిద్దప్ప, ఆర్.వినోద్‌కుమార్, వి.వీరాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ కార్యాలయంలో ఘనంగా నూతన సంవత్సర ఆరంభ వేడుకలు

### - పార్టీ శ్రేణులు, అభిమానుల మధ్య కేక్ కట్ చేసిన మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి- శుభాకాంక్షలు తెలిపి సత్కరించిన అధికారులు, అనధికారులు అభిమానులు

ఉరవకొండ, జనవరి 1 ప్రభాతవార్త



మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డికు నూతన సంవత్సర శుభాకాంక్షలు చెబుతున్న ఉరవకొండ సర్కిల్‌లోని పోలీసులు

పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో సోమవారం 2024 నూతన సంవత్సర ప్రారంభ వేడుకలు ఘనంగా జరిగాయి. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల నడుమ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి కేక్ కట్‌చేసి నియోజకవర్గ ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యేను పలువురు ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఉరవకొండ అప్‌గ్రేడ్ పోలీస్ స్టేషన్ సీఐ తిమ్మయ్య, రూరల్ సర్కిల్ సీఐ ప్రవీణ్‌కుమార్‌లు బెలుగుప్ప, కూడేరు, విడపనకల్లు, వజ్రకరూరు, పాల్తూరు ఎస్ఐలు, సిబ్బందితో పార్టీ కార్యాలయానికి వచ్చి వై.విశ్వేశ్వరరెడ్డి సమక్షంలో కేక్ కట్‌చేసి నూతన నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ అందరి ఆకాంక్షలు నెరవేరి రాష్ట్రంలో సుఖసంతోషాలు వెల్లివిరియాలన్నారు. జిల్లా కేంద్రం అనంతపురంలోని మాజీ ఎమ్మెల్యే నివాసగృహంలోనూ న్యూ ఇయర్ వేడుకలు ఘనంగా జరిగాయి

## రాబోయే ఎన్నికల్లో తేదేపా విజయాన్ని ఎవరూ అడ్డుకోలేరూ

### నారాచంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావడం తత్యం-గుండుమల

మడకశిర జనవరి 01 ప్రభాతవార్త;



గజమాలతో గుండుమలను సన్మానిస్తున్న అభిమానులు



కండువా కప్పి తేదేపాలోకి ఆహ్వానిస్తున్న గుండుమల

రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం సాధించి నారాచంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావడం ఖాయమని తెలుగుదేశం పార్టీ విజయాన్ని ఎవరూ అడ్డుకోలేరని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ నియోజకవర్గ ఇంఛార్జ్ గుండుమల తిప్పేస్వామి సోమవారం తెలియజేశారు. స్థానిక బాలాజి నగర్‌లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలలో భాగంగా ఏర్పాటు చేసిన తేదేపా విస్తృత స్థాయి సమావేశంలో ఈ సందర్భంగా తెలియజేశారు. బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో 90 శాతం నుండి 100 శాతం పూర్తి చేసుకొన్న 130 బూత్ ఇంఛార్జ్ లందరికి మరియు తేదేపా యాప్ ద్వారా 30వేల పాయింట్లు సాధించిన వారికి గుండుమల తిప్పేస్వామి ఘనంగా సన్మానించారు. అనంతరం నియోజకవర్గంలోని పలు మండలాల నుండి వైఎస్ఆర్ పార్టీకి చెందిన సుమారు 140 కుటుంబాలు వైఎస్ఆర్ పార్టీకి రాజీనామా చేసి తెలుగుదేశం పార్టీలో చేరారు. రోళ్ల మండలం కాకి పంచాయతీ నుండి 50 కుటుంబాలు, మడకశిర మండలం సి.కొడిగేపల్లి పంచాయతీ నుండి 50 కుటుంబాలు, హారేసముద్రం పంచాయతీనుండి జయరామ్ తరపున 20 కుటుంబాలు, గౌడనహళ్ళి పంచాయతీ నుండి మాజీ ఎంపిటీసి సత్యనారాయణ మరియు అతని అనుచరులైన 20 కుటుంబాలను మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి కండువా వేసి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి, అన్ని మండలాల కన్వీనర్లు, పట్టణ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, క్లస్టర్, యూనిట్ ఇంఛార్జ్లు, జిల్లా మైనార్టీ సెల్ మరియు ఎస్సీ సెల్ అధ్యక్షులు, జడ్పిటీసిలు, మాజీ జడ్పిటీసిలు, మాజీ ఎంపిపిలు, సర్పంచ్‌లు, మాజీ సర్పంచ్‌లు, ఎంపిటీసిలు, మాజీ ఎంపిటీసిలు, పంచాయతీ అధ్యక్షులు, తెలుగు యువత, టిఎన్ఎస్ఎఫ్, టిఎన్‌టియుసి, మహిళలు, ఐటిడిపి అనుబంధ కమిటీ వారు మరియు అన్ని అనుబంధ సంఘాల నాయకులు, అన్ని మండలాల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా అనంతరాజు జన్మదిన వేడుకలు

మడకశిర జనవరి 01 ప్రభాతవార్త;



అనంతరాజును గజమాలతో సత్కరించిన అభిమానులు

రోళ్ళ జడ్పిటీసి సభ్యులు బి.అనంతరాజు జన్మదిన వేడుకలను రోళ్లలో ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు. అనంతరాజు పుట్టినరోజు నూతన సంవత్సరం జనవరి 1వతేది కావడంతో అనంతరాజు జన్మదిన వేడుకలు మరింత ప్రత్యేకతను సంతరించుకొంది. రోళ్ళలోకి రావడంతోనే ఆయన అభిమానులు గజమాలతో ఆయన్ను ఘనంగా సత్కరించారు. జై అనంతరాజు జైజై అనంతరాజు అనే నినాదాలతో రోళ్ళ మార్మోగిపోయింది. రొళ్ల మండలంలోని శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో ప్రత్యేకంగా పూజలు జరిపించి కేక్‌ను కట్ చేసి జన్మదిన వేడుకలను ఎంతో ఘనంగా పండుగలా జరుపుకొన్నారు. కేక్‌ను అభిమానులందరికి పంచిపెట్టారు. ఈకార్యక్రమంలో సికె నారాయణ, నాగరాజు, భోజేగౌడ, చంద్రప్ప, కాంతరాజు, నరసింహారెడ్డి, చెర్లోపల్లి శ్రీనివాస్, రాజు,రవి, నాగేష్, నాగేంద్ర, గోవిందరాజు, శ్రీరామన్న తదితరులు పాల్గొన్నారు.

05ATP01_05ATP01.qxd 02-01-2024 AM 12:07 Page 1



# వేడుకగా టిడిపి ఇన్‌చార్జ్ కందికుంట జన్మదినం

## - భారీగా తరలివచ్చిన టిడిపి పార్టీ శ్రేణులు - జై కందికుంట నినాదాలతో మారుమ్రోగిన కదిరి పట్టణం - పార్టీ శ్రేణులను ఆప్యాయంగా పలకించిన కందికుంట

కదిరి టౌన్, జనవరి 1, ప్రభాతవార్త:
తమ అభిమాన నేత కందికుంట వెంకటప్రసాద్ జన్మదిన వేడుకలను తెలుగుదేశం పార్టీ శ్రేణులు వేడుకగా నిర్వహించారు. పట్టణంలో పలు చోట్ల ఆ పార్టీ శ్రేణులు ఏర్పాటుచేసిన కేక్ కటింగ్ చేసి సంబరాలు జరుపుకున్నారు. సోమవారం అర్ధరాత్రి నుండే వేడుకలు మొదలయ్యాయి. టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కందికుంట అభిమానులు విజ్ఞప్తిమేరకు పట్టణంలోని పలు షాపుల వద్ద జన్మదిన వేడుకలు జరుపుకోవడం ఆపై కేక్ కట్ చేసి పంచిపెట్టారు. ఉదయం నుండి కందికుంట నివాసం కోలాహలంగా మారి ంది. నియోజకవర్గ వ్యాప్తంగా పార్టీ శ్రేణులు పెద్దఎత్తున తరలిరావడంతో కోనేరు సర్కిల్ నుండి రాయలసీమ సర్కిల్‌వరకు సందడి వాతావరణం నెలకొంది. కందికుంట వెంకటప్రసాద్‌కు పుష్పగుచ్ఛాలు అంద జేసి జన్మదిన, నూతన సంవత్సర శుభాకాంక్షలు కార్యకర్తలు, నాయకులు తెలిపారు. ఉదయం నుండి రాత్రి వరకు నివాసంకు చేరుకున్న పలు పార్టీల నాయకులు, పలు ప్రజసంఘాలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గంలోని నల్లచెరు వు, తనకల్లు, గాండ్లపెంట మండలాలలో పార్టీ శ్రేణులు ఏర్పాటుచేసిన జన్మదిన వేడుకలలో కందికుంట పాల్గొన్నారు. కార్యకర్తల నడుమ భారీ కేక్‌ను కట్ చేసి కార్య కర్తలకు పంచిపెట్టారు. జై కందికుంట నినాదాలతో కదిరి పట్టణం మా రుమ్రోగింది. కందికుంట నాయ కత్వం వర్ధిల్లాలంటూ నినాదాలతో





అభిమానుల నడుమ కేక్ కట్ చేస్తున్న టిడిపి ఇన్‌చార్జ్ కందికుంట

కందికుంటను గజమాలతో సత్కరిస్తున్న మైనార్టీ నాయకులు

హోరెత్తించారు. జన్మదిన శుభ కాంక్షలు తెలపడానికి వచ్చిన పార్టీ శ్రేణులను ఆప్యాంగా కందికుంట పలకరి స్తూ వారి యోగక్షేమాలు అడిగి తెలుసు కున్నారు. తన అభిమాన నాయ కుడు ఇలాంటి జన్మధిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాం క్షించారు.

### ప్రజాసేవకే నా జీవితం - కందికుంట

తనపై నియోజకవర్గ ప్రజలు చూపుతున్న ఆధరాభిమానులు మరు వలేనివని, తన జీవితం ప్రజా సేవకై పునరాంకితం అవుతామని టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ తెలి పారు. సుదూర ప్రాంతాల నుండి తరలివచ్చి తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపినవారందిరిక ప్రత్యేక ధన్యవాధాలు తెలిపారు.

# బత్తల హరిప్రసాద్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన నాయకులు, అభిమానులు

కదిరి టౌన్, జనవరి 1, ప్రభాతవార్త:
వైఎస్సార్ పార్టీ రాష్ట్ర నాయకులు బత్తల హరిప్ర సాద్, బత్తల వెంకటరమణకు కదిరి నియోజకవర్గంలోని కార్యకర్తలు, నాయకులు, వారి నివాసం వద్దకు పెద్దఎత్తున తరలివచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. తన నివాసంలో ఏర్పాటుచేసిన



బత్తల హరిప్రసాద్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేస్తున్న అభిమానులు

భారీ కేక్‌ను బత్తల హరిప్రసాద్, బత్తల వెంకటరమణ, పాళ్యం సుధాకర్ ఆధ్వర్యంలో కేక్‌ను కట్ చేసి కార్యకర్తలు, నాయకులకు పంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవలన్నారు. కొత్త ఏడాదికి స్వాగతం పలుకుతూ కొత్త సంవత్సరం ప్రతి ఒక్కరి జీవితాలలో కొత్త వెలుగులు నింపాలని ఆ వెలుగులు ఏడాదంతా ఉండాలని కోర కున్నారు. 2024 సంవత్సరంలో నియోజకవర్గ ప్రజలు ఆరోగ్యం, ఐశ్వ ర్యం, సకల సంపదలు, సుఖ సంతోషాలు చేకూరాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు ఎస్‌కెయు పాలకమండలి సభ్యులు కొమ్ము భాస్కర్, బావుద్దీన్, నియోజకవర్గంలోని వివిధ శాఖల అధికారులు, ఎస్సి, ఎస్టి, బిసి, మైనార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే అత్తార్ ఆధ్వర్యంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

కదిరి టౌన్, జనవరి 1, ప్రభాతవార్త:
మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్‌భాషా నివాసం వద్ద సోమవారం నూతన సంవత్సర వేడుకల సందర్భంగా నియోజ కవర్గంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వచ్చి శుభాక్షాంక్షలు తెలిపారు. పట్టణంలోని స్థానిక వలీసాబ్ రోడ్డులో తన నివాసం వద్ద



కార్యకర్తల నడుమ కేక్‌ను కట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే అత్తార్

కార్యకర్తలు క్రేక్‌తో గజమాలను వేసి కేక్‌ను కట్ చేశారు. ఈ సందర్భ ంగా మాజీ ఎమ్మెల్యే అత్తార్ మాట్లాడుతూ 2024 సంవత్సరం నూతన సంవ త్సరాన్ని స్వాగత పలికి ప్రజలందరికీ ఆరోగ్యం, ఐశ్వర్యం, సకల సంపదలు, సుఖసంతోసాలు చేకూరాలనీ నియోజకవర్గ ప్రజలు, కార్యకర్తలు తనపై చూపుతున్న అభిమానం మరువలేనివన్నారు. శుభాకాంక్షలు తెలపడానికి వచ్చిన ప్రతి ఒక్కరికీ మాజీ ఎమ్మెల్యే అత్తార్ కృతజ్ఞతలు తెలిపారు.

# వార్త జాతీయ దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ

## - వార్త క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎంపిడిఓ, ఎంపిపి, మండల వైసిపి నాయకులు



2024 వార్త క్యాలెండర్‌ను ఆవిష్క రిస్తున్న ఎంపిడిఓ శకుంతల, ఎంపిపి రమణారెడ్డి

నల్లచెరువు, జనవరి 1, ప్రభాతవార్త:
మండల కేంద్రంలోని అభి వృద్ధి కార్యాలయం నందు సోమవారం నూతన సంవత్సర 2024 వార్త జాతీయ దిన పత్రిక క్యాలెండర్‌ను ఎంపిడిఓ శకుంతల, ఎంపిపి రమణారెడ్డి, మండల వైసిపి నాయకుల చేతుల మీదుగా క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. తొలుత నల్లచెరువు మండల వార్త రిపోర్టర్ ఆంజినేయులు మండల అధికారులకు, అనధికారులకు, వైసిపి నాయకులకు నూతన సంవ త్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంపిపి రమణారెడ్డి మాట్లాడుతూ కొత్త ఆశలతో మీ ముందుకు వస్తున్న వార్త 2024 సంవ త్సరం క్యాలెండర్ అందరి ఆశీస్సులు, ఆంక్షలు నెరవేర్చాలనీ, ప్రజా సమస్యలపై వారధిలా పనిచేస్తూ వర్త దినపత్రిక మరింత ప్రజా సమస్యలపై ప్రజలకు చేరువేయడంలో వార్త దినపత్రిక ముఖ్య పాత్ర పోషిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యాలయంలోని అధికారులు, ఎపిఓ మంజుల, ఉపాధి సిబ్బంది, వైస్ ఎంపిపి నారాయణస్వామి, బిసి స్టేట్ డైరెక్టర్ డాక్టర్ శంకర్, మండల కన్వీనర్ హైదర్‌వలి, సహకార సంఘం అధ్యక్షులు కుర్లి జయచంద్రారెడ్డి, డైరెక్టర్ ఆదిమూర్తి, ఎంపిటిసి భాస్కర్‌రెడ్డి, మాజీసర్పంచ్ అక్బర్ హరి, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అగ్రనేతలకు శుభాకాంక్షలు తెలిపేందుకు పుట్టపర్తికి భారీగా తరలిన నాయకులు



పల్లెకు శుభాకాంక్షలు తెలుపుతున్న టిడిపి శ్రేణులు



దుద్దుకుంటకు శుభాకాంక్షలు తెలుపుతున్న వైసిపి నాయకులు

ఓబుళదేవరచెరువు, జనవరి 1, ప్రభాతవార్త : ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా అగ్రనేతలకు శుభాకాంక్షలు తెలిపిపేందుకు ఓడీచెరువు మండలానికి చెందిన వైసిపి, టిడిపి నాయకులు, కార్యకర్తలు పుట్టపర్తికి భారీగా తరలి వెళ్లారు. పుట్టపర్తి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి, పుట్టపర్తి నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, మాజీ సమన్వయకర్త, సిఈసీలు సభ్యులు కొత్తకోట సోమశేఖర్‌రెడ్డిలు పుట్టపర్తిలో అందుబాటులో ఉంటామని ప్రకటించారు. దీంతో నాయకులు, కార్యకర్తలు అందుబాటులో ఉన్న వాహా నాల్లో పుట్టపర్తికి చేరుకున్నారు. వేకువజామునుంచే అగ్ర నేతలను కలిసేం దుకు వారి ఇళ్ల వద్ద క్యూ కట్టారు. అందరిని అప్యాయంగా పలుకరించి శుభాకాంక్షలు తెలిపారు.

# మల్లూరమ్మ ఆలయం వద్ద ఉత్సాహంగా నూతన సంవత్సర వేడుకలు

ఓబుళదేవరచెరువు, జనవరి 1, ప్రభాతవార్త : మండల పరిధిలోని వెంకటాపురం పంచాయితీ నారప్పగారిపల్లి వద్ద సోమావతి నది యేటి ఒడ్డుపై కొలువైన గ్రామ దేవత మల్లూరమ్మ తల్లి ఆలయం వద్ద సోమవారం నూతన సంవత్సరం వేడుకలను ప్రజలు ఉత్సాహంగా జరుపుకున్నారు. వేకువ జామునే మల్లూరమ్మ తల్లికి పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో కోలాటం, జక్కీకతో పాటు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయడంతో ఈ ప్రాంతం అంతా కోలాహలంగా మారింది. సాయంత్రం ఉట్లు పరుష, పులిపారువేట ఉత్సవం నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై మల్లికార్జునరెడ్డి ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏరా ్పటు చేశారు.

# ఘనంగా కందికుంట జన్మదిన వేడుకలు



మరాల పల్లిలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకుంట ఎన్న టిడిపి నాయకులు

తనకల్లు, జనవరి 1, ప్రభాతవార్త:
మండల పరిధిలోని వారాల వాండ్లపల్లి గ్రామంలో మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకటప్ర సాద్ పుట్టిన రోజు సందర్భంగా గ్రామంలోని టిడిపి నాయకు లు, కార్యకర్తలు అందరూ కలిసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భ ంగా మండల ప్రదాన కార్యదర్శి నాగేంద్రప్రసాద్, బాగేపల్లి చలపతి, మండల కన్వీనర్ రెడ్డిశేఖర్‌రెడ్డి ,మాజీమండల కన్వీనర్ బీగం శంకర్‌నాయుడు, నాగభూషణ,పిజి మల్లికా ర్జున, మరాలపల్లి టిడిపి కార్యకర్తల ఆధ్వర్యంలో ఘనంగా కందికుంట జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బాగేపల్లి చలపతి మాట్లాడుతూ రాబోవు ఎన్నికలలో కందికుంట వెంకటప్రసాద్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలనీ, మనం సైనికులుగా పనిచేసి గెలిపించా లని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామకృష్ణ, సోమశేఖర్, సుధాకర్, కుళ్ళాయప్ప, బషీర్, రామ్మూర్తి,వెంకటరమణ, మధు, వెంకటర మణ మరాల, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎంపిడిఓకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మండల వైద్య అధికారులు



ఎంపిడిఓకు శుభా కాంక్షలు తెలిపుతున్న వైద్య అధికారులు కల్పన, అలేఖ్య

నల్లచెరువు, జనవరి 1, ప్రభాతవార్త:
మండల కేంద్రంలోని మం డల అభివృద్ధి కార్యాల యం నందు 2024 నూతన సం వత్సరం సందర్భంగా ఎంపి డిఓ శకుంతలకు మండల వైద్య అధికారులు కల్పన, అలేఖ్యలు సోమవారం పుష్పగు ఛ్చాలు అం దించి నూతన సంవత్సర శుభా కాంక్షలు తెలియ జేశారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ అధికారులకు, అనధికారు లకు, గ్రామ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ కొత్త ఆకాంక్షలు ఆశలతో నూతన సంవత్సరంలోకి అడుగుపెడుతున్న తరుణంలో ప్రతి ఒక్కరికీ మనస్ఫూర్తిగా శుభాకాంక్షలు తెలియజేశారు. గడిచిన సంవ త్సరపు అనుభావాలు, జ్ఞాపకాలతో కొత్త ఏడాదిలో ముందుకు సాగాల ని, అందిరిలో కొత్త ఉత్సాహం, సుఖసంతోషాలతో ఉండాలనీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ రామచంద్రారెడ్డి, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఆనందోత్సాహాలతో కొత్త సంవత్సరం వేడుకలు

## - భక్తుల రద్దీతో కిక్కిరిసిన ఆలయాలు

తాడిపత్రిఅర్బన్, జనవరి 1 ప్రభాతవార్త
ఆనందోత్సాహాలతో 2024 కొత్త సంవత్సర వేడుకలను పట్టణంలో సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆదివారం అర్ధరాత్రి 12గం టలు దాటగానే ప్రజలు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. నూతన సంవత్సరం పురస్కరించుకుని నూతన వస్త్రాలు ధరించి పెద్దఎత్తున భక్తులు ఆలయాలకు చేరుకుని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామి, శ్రీచింతల వేంకట రమణస్వామి, శ్రీచౌడేశ్వరిదేవి అమ్మవారు, శ్రీసత్యనారాయ ణస్వా మి, శ్రీకోదండరంగనాథ స్వామి, శ్రీషిరిడిసాయిబాబా, శ్రీవేదమాత గాయత్రిదేవి, శ్రీపంచముఖ ఆంజనేయస్వామి ఆలయాలు భక్తుల రద్దీతో కిక్కిరిసిపోయాయి. శ్రీబుగ్గ రామలింగేశ్వరస్వామి ఆలయంలో ఉదయం స్వామివారికి ఆలయ అర్చకులు చంద్రశేఖర్‌శర్మ, నందుశర్మ, రామకృష్ణశర్మలు అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వ హించారు. అదేవి ధంగా శ్రీరాజ రాజేశ్వరి దేవి అమ్మ వారిని అర్చ కులు మహే ష్ శర్మ, రవిశర్మ, తేజస్వామి, గంగాధర్‌శర్మలు ప్రత్యే కంగా అలం కరించి కుంకు మార్చనలు నిర్వ హించారు. శ్రీ సీతారామ లక్ష్మణ ఆంజనే యస్వామికి అర్చకులు శంక రయ్యశర్మ, గిరిశర్మలు ప్రత్యే క పూజలు నిర్వ హించారు. పెద్దఎత్తున భ క్తులు తరలివచ్చి స్వామి వారిని దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు.



శ్రీబుగ్గరామలింగేశ్వర స్వామి పూజలు నిర్వ హించిన దృశ్యం



శ్రీరాజరాజేశ్వరిదేవి అమ్మవారిని అలంకరించిన దృశ్యం

# సేవాతత్పరుడికి ఘనసన్మానం

యాడికి,
జనవరి 1 ప్రభాతవార్త
మండలంలోని రాయలచె రువు గ్రామంలోని సివిఆర్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ అధ్య క్షులు, ప్రముఖ పారిశ్రామిక వేత్త, సామాజిక సేవాతత్ప రుడు సివి రమణారెడ్డిని సోమవారం ఆయా కులసంఘా ల నాయకులు ఘనంగా సత్క రించారు. సివిఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతినెలా యాడికి ప్రభుత్వ వైద్యశాలలో గర్భవతులకు పౌష్టికా హారభోజనంతో పాటు ఆలయాల నిర్మాణానికి ఆర్థిక చేయూత, ప్రతిభ చాటుతున్న నిరుపేద విద్యార్థులకు తనవంతు ఆర్థిక సహాయం, తదితర సేవలు నిర్వహిస్తున్న సివి రమణారెడ్డిని సోమవారం భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు మంజుల వెంకటేష్, యాడికి మండల ఎంఆర్‌పిఎస్ నాయకులు నరసింహులు, మాలమహానాడు నాయకులు ఇన్నయ్య, పక్కీర ప్ప, నాయిబ్రాహ్మణ సంఘం మండల ఉపాధ్యక్షులు రామసుబ్బయ్య, ముస్లిం మైనార్టీ సంఘం సభ్యులు అన్వర్‌బాష, పూలబాష, తదితర నాయ కులు శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేశారు.



సివిఆర్ ట్రస్ట్ అధ్యక్షుడు సివి రమణారెడ్డిని సత్కరిస్తున్న దృశ్యం

# శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ధనుర్మాసంపూజలు

తాడిపత్రిరూరల్,
జనవరి 1 ప్రభాతవార్త
మండలంలోని ఓబులేసు కోనలో వెలసిన శ్రీలక్ష్మీనరసి ంహస్వామి ఆలయంలో సోమ వారం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ధను ర్మాసం పురస్కరించుకుని ఉద యం అర్చకులు యోగా నంద శర్మ స్వామివారికి సుప్రభాతసేవ, తిరుమంజనసేవ, పుష్పార్చన, పుష్పాలంకరణ, సహస్ర తులసి అర్చన, విశేషపూజలు, తిరుప్పావై పారాయణం తదితర పూజా కార్య క్రమాలను నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు హాజరై స్వామివారిని దర్శించున్నారు.



శ్రీలక్ష్మీనర సింహస్వా మిని అలంకరిం చిన దృశ్యం

# వార్త క్యాలెండర్‌ను ఆవిష్కరించిన సర్పంచు రామాంజులరెడ్డి

యల్లనూరు,
జనవరి 1 ప్రభాతవార్త
మండలంలోని తిరుమలా పురం గ్రామంలోని పంచాయతీ కార్యాలయంలో సోమవారం వార్త 2024 నూతన సంవ త్సర క్యాలెండర్‌ను సర్పంచు రామాంజులురెడ్డి ఆవిష్కరిం చారు. ముందుగా సర ్పంచు గ్రామస్తులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచు మాట్లాడుతూ వార్త దిన పత్రిక ప్రజల పక్షాన నిలబడి ప్రజల మన్ననలు పొందుతూ నిజాలను నిర్భయంగా ప్రచురించడంలో వార్త పత్రిక ముందుందని ఆయన పేర్కొన్నారు.



వార్త క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న సర్పంచు రామాంజులరెడ్డి

# అభిమానుల మధ్య నూతన సంవత్సర వేడుకలు

తాడిపత్రిఅర్బన్, జనవరి 1 ప్రభాతవార్త
పట్టణంలోని వైసిపి రాష్ట్ర కార్యదర్శి రమేష్‌రెడ్డి నివాసం లో సోమవారం నూతన సంవ త్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భం గా ఆయన అభిమానుల మధ్య కేక్ కట్ చేసి నూతన సంవ త్సర వేడుకలను ఆనందం గా జరుప ుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 2024 సంవత్సరంలో ప్రజలందరూ సుఖసంతోషాలతో వుండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న రమేష్‌రెడ్డి

# నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్న కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డి

తాడిపత్రిఅర్బన్,
జనవరి 1 ప్రభాతవార్త
పట్టణంలోని నందలపాడు, సంజీవనగర్, సుంకులమ్మ పాలెం, సిపిఐ కాలనీల్లోని చర్చిల్లో సోమవా రం నిర్వ హించిన నూతన సంవత్సర వేడుకల్లో యువనా యకులు కేతిరెడ్డి సాయిప్ర తాప్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ 2024 సంవత్సరంలో తాడిపత్రి నియోజకవర్గం ప్రజలు సంతోషంగా వుండాలని తిరిగి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్య మంత్రి కావాలని ఆయన ఆకాంక్షించారు.



ప్రార్థనల్లో పాల్గొన్న కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డి

# కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిని కలిసిన బిజెపి కన్వీనర్ పృధ్వినాథ్‌రెడ్డి

తాడిపత్రిఅర్బన్, జనవరి 1 ప్రభాతవార్త
బిజెపి రాష్ట్ర సోషల్ మీడియా కో కన్వీనర్ పృధ్వినాథ్‌రెడ్డి కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేశారు. తిరుమల పర్యటనకు వచ్చిన కేంద్రమంత్రి, తెలంగాణ రా ష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డిని తిరుపతిలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందచేశారు.



: మంత్రి కిషన్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందచేస్తున్న దృశ్యం

# వైసిపిలో చేరిన వార్డు సభ్యుడు



కండువా వేసి పార్టీ లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే

ఓబుళదేవరచెరువు, జనవరి 1, ప్రభాతవార్త : మండల పరిధిలోని తంగేడుకుంట గ్రామ పంచాయితీకి చెందిన టిడిపి మద్దతుతో గెలిచిన వార్డు సభ్యుడు అక్కులప్ప ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రె డ్డి సమక్షంలో వైసిపిలోకి చేరాడు. సోమవారం పుట్టపర్తి ఎమ్మెల్యే కార్యాలయంలో సర్పం చ్ అబిదాబాను ఆధ్వర్యంలో అక్కులప్ప వైసిపి తీర్థం పుచ్చుకున్నాడు. ఈ కార్యక్రమంలో నాయకులు భారతి సిమెంట్ రఫీ, బీసి నాయకులు మధు, జయసింహ, వెంకటరమణ, వీరప్ప, క్రిష్ణలు పాల్గొన్నారు.

# వృద్ధాశ్రమంలో అన్నదానం

అమడగూరు, జనవరి 1 ప్రభాతవార్త
మండలంలోని గాజులపల్లి వద్ద వున్న శ్రీమాతృశ్రీ వృద్ధాశ్రమంలో సోమవారం అన్నదాన కార్య క్రమాన్ని నిర్వహించారు. మండలంలోని తనకంటి వారి పల్లి గ్రామానికి చెందిన విజ యలక్ష్మి, రామ్మోహన్ దంప తు ల కుమారుడైన కెఆర్ వినోద్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఆశ్రమంలో వృద్ధుల సమక్షంలో కేక్ కట్ చేశారు. అనంతరం వృద్ధులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆశ్రమానికి తమవంతు సహాయ సహ కారాలు ఎల్లప్పుడూ వుంటాయని పేర్కొన్నారు. ఈ కార ్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకురాలు అరుణజ్యోతి, ఆలయ అభివృద్ధి దాత ఆర్టీసి డ్రైవర్ జయచ ంద్రారెడ్డి, టైలర్ జయ రాములు, కెఆర్ వేణు, అక్షయ్, వృద్ధులు పాల్గొన్నారు.



వృద్ధాశ్రమంలో కేక్ కట్ చేస్తున్న దృశ్యం

# బీజేపీ పార్టీలోకి పలువురు చేరిక



పార్టీలోకి చేరిన వారికి బీజేపీ పార్టీ కండు వా కప్పిఆహ్వానిస్తున్న విష్ణువర్ధన్‌రెడ్డి, బీజేపి నాయకులు

నంబులపూలకుంట, జనవరి 1, ప్రభాతవార్త:
కదిరి పట్టణంలోని బీజేపి కార్యాలయంలో బీజేపి రాష్ట్ర ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తలుపుల గంగాధర్‌ల ఆధ్వ ర్యం లో మండల పరిధిలోని గోకన్నపల్లి గ్రామానికి చెందిన పలువురు బీజేపి పార్టీలోని చెరడం జరిగింది. బీజేపి పార్టీలోకి చేరిన వారిలో సమీవుల్లా, రితన, నైమున్నిసా, సజిదా, మహిర, తహిర, కలిమునిస, రెహమాన్, అష్ర ఫ్, ఇస్మాయిల్, శన్వస్, హాసీన్, నాగరాజు, ఇంకా గ్రామంలోకి కొన్ని కుటుంబాలు బీజేపిపార్టీలోకి చేరారు. పార్టీలోకి చేరిన వారికి విష్ణు వర్ధన రెడ్డి, తలుపుల గంగాధర్‌లు బీజేపి పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పిటి ఆంజినేయులు, ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్, జిల్లా ప్రదాన కార్యదర్శి సుదర్శన్, జిల్లా ఉపాధ్యక్షులు ఆంజినేయులు, జిల్లా అధ్యక్షులు చంటి, జిల్లా కార్యదర్శి నాగార్జున, మైనార్టీ మోర్చా మైనుద్దీన్, పట్టణ అధ్యక్షులు రమేష్‌బాబు, మాజీపట్టణ అధ్యక్షులు రమేష్‌బాబు, యువమోర్చా జిల్లా ఉపాధ్యక్షులు తలుపుల తిమ్మరాజు, యువమోర్చా పట్టణ అధ్యక్షులు జెట్టి ఉదయ్‌కిరణ్, మహిళ మోర్చా కృష్ణవేణి తదితర బీజేపి పార్టీ నాయకులు పాల్గొన్నారు

# బళ్లారిలో యువకుడి దారుణ హత్య

బళ్లారి, జనవరి01, ప్రభాతవార్త; నూతన సంవ త్సర వేడుకలు జరుపుకు నేందుకు బేకరికి కేకు తెచ్చేందుకు వెళ్లిన ఓ యువ కుడు దారి మధ్యలో అనవసర కారణానికి హత్యకు గురైన ఘటన నగరంలో ఆదివారం రాత్రి స్థానిక వద్దరబండ ప్రాంతంలో జరిగింది. దీంతో స్థానికులు ఉలిక్కిపడ్డారు. ఈ ఘటనలో హత్యకు గురైన యువకుడు స్థానిక గుంతకల్ గుడిసెల్ ప్రాంతం నివాసి సైదుల్లా(23), ఘటనలో గాయపడిన మృతుడి సోదరుడు రజాక్‌వలీలు టైలరింగ్‌తో పాటు హమాలీ పని చేస్తుండేవారు. నూతన సంవత్సరం సందర్భంగా ఆదివారం రాత్రి 8;30 గంటల సమయంలో ఆదివారం ఎంఎం బేకరికి వెళ్లారు. కేకు తీసుకొని ఇంటికి తిరిగి వెళ్తుండగా రోడ్డుపై అడ్డంగా పడుకున్న రాజేష్‌ను తమ మోటార్‌బైకు అడ్డంగా ఉండడంతో అతడిని పక్కకు ఎత్తి జరిపేందుకు ఉపక్రమించగా, అతడు రజాక్‌వలీ చెంపకు కొట్టాడు. సాయం చేస్తే కొడతారా? అని ప్రశ్నించడంతో మాటకు మాట పెరిగి సైదుల్లా, అతడి సోదరుడిపై రాజేష్ పరంగా వాదనకు దిగిన ముఖేష్, అనే యువకుడు అతడి స్నేహితులు చాకుతో పొడిచి గాయపరిచాడు. ఆ సమయంలో చుట్టుపక్కల జనసందడి నడుమ జరిగిన ఘటన అయినా ఎవరూ వారి గొడవను విడిపించేందుకు రాలేదు. తీవ్ర కత్తిపోట్లకు గురై రక్తస్రావంతో పడిపోయిన సోదరుడిని విమ్స్ ఆస్పత్రికి తరలించినా కోలుకోలేక సైదుల్లా మృతిచెందాడు. ఘటనపై కేసు నమోదు చేసుకున్న బ్రూస్పేట పోలీసులు స్థానిక శ్రీరామ్‌పురం కాలనీనివాసి అయిన నిందితుడు ముఖేష్(23) అనే యువకుడిని ఎట్టకేలకు అరెస్ట్ చేసినట్లు జిల్లా ఎస్పీ రంజిత్‌కుమార్ బండారు తెలిపారు. నూతన సంవత్సరం ముందురోజు నగరంలో జరిగిన హత్య ఘటన విచారకరమని, నిందితుడు ముఖేష్‌ను కొన్ని గంటల వ్యవధిలోనే బ్రూస్పేట పోలీసులు అరెస్టు చేసినట్లు, వారికి రివార్డు ప్రకటిస్తున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు.



హత్యకు గురైన సైదుల్లా (ఫైల్ ఫోటో)

